# బావా మరదళ్ళు

—సింహప్రసాద్

శోభనపు పెళ్ళి కూతురి బుగ్గలా వుంది సాయం సంధ్య.

ఆమె మదిలోని అల్లరి తలపుల్లా సందడిగా వుంది పెళ్ళి వారిల్లు.

తూనీగల్లా తిరుగుతోన్న పడుచుపిల్లలు — చిరంజీవిని అనుకరిస్తూ డాన్సుతో స్టంట్లూ చేస్తున్న పిల్లలు — వచ్చిన బంధువులకి మర్యాదలు చేస్తూ సతమత మవుతోన్న ఆడాళ్ళు — భోజన ఏర్పాట్లు గురించి చర్చిస్తోన్న పెద్దలు — నగల గురించీ, పట్టు చీరల గురించీ ముచ్చటిస్తోన్న మగువలు —

ఓహ్— ఎటు చూసినా హడావిడే.

అటువంటి సమయంలో ఇంటి ముందాగింది గుర్రబ్బండి.

అందులోంచి దిగాడు మురళి.

తెల్ల పాంట్లో చారలున్న తెల్లషర్టు టక్ చేసి నల్లబెల్టు పెట్టుకుని, యాక్షన్ బూట్లు తొడుక్కుని, కోరమీసంతో, వంకీల జుట్టుతో ఎగిరిపడే రెండు పదుల వయస్సుతో — చూడముచ్చటగా వున్నాడు.

ఇంటినిండా వున్న జనాన్ని చూసి గతుక్కుమన్నాడు. కిటికీల్లోంచీ, గోడలమీంచి ఆడవాళ్ళు తనవంకే చూస్తున్నారని గ్రహించి తత్తరపడ్డాడు.

సూట్‌కేస్ తీసుకుని హుందగా నడవబోయాడు గాని రెండో అడుగులోనే కాలికేవో తలగటంతో తూలి పడ్డాడు. పిల్లలూ, ఆడపిల్లలూ ఘొల్లుమన్నారు.

వాళ్ళని కసిరి "అరెరె పడిపోయావా నాయనా" అంటూ ముందుకొచ్చిందొకావిడ.

పందిట్లో చల్లని, చక్కని పేడ కళాపి దట్టంగా బట్టలకంటుకుపోగా చాలా అనీజీగా, సిగ్గుగా ఫీలయ్యాడు మురళి. మొఖం ఎర్రబడగా ఏం చెయ్యాలో తోచక అరచేతుల్తో తుడిచాడు. దాంతో చేతుల మట్టి కూడా బట్టలకంటుకుని మరింత దిగజార్చేసింది పరిస్థితిని.

"బావగారు దసరా వేషం వేసుకుంటున్నట్టున్నారు" ఓ కొంటెపిల్ల కొత్తగా వేసిన పైటని నోటకుక్కుకుంటూ అంది.

పురిమి చూద్దామనుకున్నాడు గాని కనురెప్పలు సహకరించలేదు.

"నువ్వుటోయ్ అబ్బాయ్. ఎంత సేపయ్యిందీ వచ్చి" మురళీ మేనత్త పెనిమిటి ఇంటి యజమాని అయిన పురుషోత్తం గారన్నారు.

"ఇప్పుడే మామయ్యా..."

"ఇంటి దగ్గరంతా కులాసాయేనా. అమ్మా, నాన్నా రాలేదేం?"

"రేపొస్తారు. కాలేజీకి శెలవలిస్తేనూ ఇవాళే వచ్చేశాను"

"మంచి పనిచేశావు. అలా నిలబడి చూస్తారేమిటి కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళు తెచ్చివ్వండి"

"మేమెందుకు తెస్తాము అతగాడి మరదలిపిల్లనే తెమ్మనండి" అక్కడే వున్న ఒకావిడంది.

"రాధ ఏది?"

"ఇప్పటి దాకా ఇక్కడిక్కడే బావగారి కోసం కాలు కాలిన పిల్లిలా తిరిగింది. ఇంతలో ఏమై పోయిందబ్బా" మరొకావిడ బుగ్గలు నొక్కుకుంది.

నవ్వులు పువ్వులై పూశాయి.

అంతలో పరికిణీ ఓణీ ధరించిన ఓ మెరుపుతీగ ఇలా వచ్చి నీళ్ళు చెంబిచ్చి అలా అదృశ్యమైంది.

ఆమె రాధ అని గ్రహించేసరికి మురళి గుండె ఝల్లుమంది.

"ఏమే పిల్లా చెంబుడు నీళ్ళేం సరిపోతాయే

చోద్యం గాకపోతే. బిందెడు నీళ్ళు పట్రా యాఖంగా స్నానం చేస్తాడు" నవ్విందో నడివయసావిడ.

"నిజమే నబ్బాయ్.. బట్టలు ఖరాబయ్యాయి. రాధని స్నానానికి నీళ్ళు తోడమని చెప్పండి" పురుషోత్తంగారన్నారు.

"రాధే తోడాలా నాయనా లేకపోతే ఎవరైనా తోడొచ్చా నీళ్ళు"

"మేనల్లుడ్ని కొరుక్కు తినేస్తామేమోనని భయంలే"

మరొకామె అంది. ఘొల్లుమన్నారంతా.

మురళీ ముఖం మరింత ఎర్రబడింది. ఇబ్బందిగా చూశాడు. అది గమనించి ఆడాళ్ళని కసిరి పెరట్లోకి తీసుకెళ్ళారు పురుషోత్తంగారు.

పాలేరు చేత వేణ్ణీళ్ళు బాత్‌రూంలో పెట్టించింది రాధ. ఇస్త్రీ టవలూ, కొత్త సబ్బూ తెచ్చి లోపల



పెట్టే వెళ్ళబోతుంటే అడ్డొచ్చాడు మురళి.

"అబ్బా — ఎక్కడలేని సిగ్గూ నీకేవచ్చినట్టుందే ..."

"ష్... తప్పుకో బావా. ఎవరైనా చూస్తారు..."

"చూస్తే చూడనీ. బావా మరదళ్ళు కదా అని సరిపెట్టుకుంటారు. సరిపెట్టుకోకపోయినా నాకు భయం లేదు" చెయ్యి అడ్డం పెట్టాడు వెళ్ళడానికి దారి లేకుండా.

"అందుకే కాబోలు ఇందాక తాయవారు బిక్కమొఖం పెట్టారు"

"నేవేం పెట్టలేదు..." ఉడుకున్నాడు.

కిలకిలా నవ్వటం, అతడి చేతిమీద గిల్లటం, గబుక్కున చెయ్యి తియ్యటం, ఒక్క గెంతులో అతడ్ని దాటి వెళ్ళటం, వెళ్తూ వెళ్తూ వెక్కిరించట

ం, 'నీపని చెబుతా నంటూ అతడు సైగ చెయ్యటమూ గబగబా జరిగిపోయాయి.

రాధ గిల్లిన చోట ఎఱ్ఱగా కందింది. మండుతోంది. దానివంక చూసి గబుక్కున ముద్దు పెట్టుకున్నాడు. మంట ఎగిరిపోయింది. తనలో తనే నవ్వుకుంటూ రాధనే తలచుకుంటూ స్నానం ముగించాడు.

లాల్చీ పైజామా ధరించి వచ్చి వీధి అరుగుమీద వాల్చివున్న కుర్చీలో కూర్చున్నాడో లేదో చిన్నపాప హార్లిక్స్ తెచ్చిచ్చింది.

"ఎవరు పంపేరు పాపా"

"అదిగో ఆ అక్క..." అటుకేసి చూశాడు.

అప్పటికే తుఱ్ఱుమంది రాధ. ఆమె తలలో తురుముకున్న మల్లెల దొంతర ఫక్కుమని నవ్వింది.

'అవకాశం చిక్కకపోతుందా నీపని చెప్పక పోతానా' అనుకుంటూ పరధ్యానంగా తాగేడు. మూతి కాలింది. స్... అనుకున్నాడో లేదో అతడి వెనకనున్న కిటికీ వెనక నిలబడి అతడ్నే గమనిస్తోన్న ఆడపిల్లలంతా నవ్వేశారొక్కళారే.

సిగ్గుపడిపోయాడు మురళి.

అతడు పురుషోత్తంగారి ఆఖరి చెల్లెలి పెళ్ళికని వచ్చినా విజానికతడొచ్చింది రాధ గురించే. అంతా పెళ్ళి హడావిడిలో వుంటారు గనుక మరదలితో కొన్ని సరసమూ, ఒకింత శృంగారమూ ఒలికిద్దామని పెళ్ళికి ఒకరోజు ముందే వచ్చేశాడు.

కాని ఆడంగులంతా 'బావ బావా పన్నీరు' అంటూ ఆటలు పట్టించేస్తోంటే 'వీళ్ళు దొరికారేవి ట్రా నా ప్రాణానికి' అని వాపోతూ దిగాలుగా కూర్చున్నాడు.

"మా అమ్మాయిని పసిదాన్ని వేసి బుట్టలో వేసుకున్న కుఱ్ఱాడివి నువ్వేనా నాయనా" ఒక ముసలావిడంది సీరియస్‌గా మొఖం పెట్టి.

ఏమనాలో తోచక తలగోక్కున్నాడు.

"ఆడపిల్లలా ఆ తలగోకుడేవిటీ — పేలున్నాయా?"

పక్కుమన్నారు పడుచుపిల్లలు.

"ఆహ — అదికాదు బామ్మగారూ!..."

"ఓరి భడవా నేన్నీకళ్ళకి బామ్మలా కన్పిస్తునేవి ట్రా. నేనింకా ఆరో పుష్కరం చూళ్ళేదు తెలుసా?"

"నేనూ అదే అనుకుంటున్నాను బా... పిన్నగారూ..."

"అలాగన్నావ్ బాగుంది. ఏం చేస్తున్నావు బుల్లోడా"

"డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నానండీ"

"అంటే రెండు డింకీలు కొట్టేసి ముచ్చటగా మూడోసారి చదువుతున్నావా. మా నాయనే. మా తండ్రే. ఇంకా మా రాధ సుఖపడినట్టే"

"పునాది గట్టిగా వుంటుదనేమో అత్తా" ఓ గడుగ్గాయి అంది.

"అది కాదండీ..." మురళీ ఏదో చెప్పబోయాడు.


"ఏం కాదో ఏం అవునో నాకు తెలుసుగానీ ఒరే అబ్బాయ్ సినిమాలూ గట్రా బాగా చూస్తూవుంటావా?"

ఏమంటే ఏం ఎదురొస్తుదోనని సంశయిస్తుండిపోయాడు.

"సీతాకోక చిలకలాంటి పిల్లకి బెల్లంకొట్టిన రాయి దొరికాడేవిటి భగవంతుడా!"

"చూస్తానండీ. బోల్డు బోల్డు సినిమాలు చూస్తాను" కంగారుగా అన్నాడు.

"అనుకున్నాన్లే. అయితే రేపట్నుంచి నువ్వూ రాధమ్మా పాటలు పాడతూ మావూరి చేలగట్లంట, తోటల్లో, గోదారి ఒడ్డున గెంతులేస్తారన్నమాట!"



పెళ్ళి

"మీ అమ్మాయికి పెళ్ళయిందట గా నాకు చెప్పలేదేమిటిరా"

"నాకే చెప్పలేదు. నీకేం చెప్పేనురా"!

— పి. సీతారామిరెడ్డి
(నాగనేనిప్రోలు)

"అబ్బే అహహ అలాటివి చెయ్యమండి"

"నువ్వెక్కడి సత్తెకాలపు మనిషివయ్యా. నీ మరదల్ని నువ్వు వెంటేసుకు తిరిగితే మధ్యలో మాకేం తంటా. తిరగవయ్యా బుల్లోడా" అతడి బుగ్గ పొడిచి మరీ చెప్పింది.

తలాడించక తప్పలేదు మురళికి

భోజనానికి లేవమన్నారు.

ఇంతసేపూ ఆడపిల్లలంతా కలిసి తనని ఫుట్‌బాల్ ఆడేసినా ఆదుకోడానికి రాని రాధ చెవులు పిండే అవకాశం లభించిందనుకుంటూ లోపలకెళ్ళాడు.

అన్నీ వడ్డించిన విస్తరి ఆహ్వానం పలికింది.

దిక్కులు చూశాడు. రాధని బలవంతంగా లాక్కుపోతున్నారు ఆడపిల్లలు. ఆమె కళ్ళతో ఏదో సైగ చేసింది గాని ఏమీ అర్థం కాలేదు మురళీకి.

"రాధకీ తనకీ మధ్య ఈ ఆడసైతాన్లేవిట్రా బాబూ" అని విసుక్కుంటూ విస్తరి ముందు కూర్చున్నాడు.

నోట్లోకి లాలాజలం పొంగి వచ్చింది. సున్నుండ కొరికాడు.

ఏదో మట్టిబెడ్డ నవుల్తున్నట్టుగా అన్పించి వుండవంక వెర్రిగా చూశాడు.

కన్నెపిల్లల కిలకలా రావాలు నిజం చెప్పేశాయి

వుండపడేసి నోట్లోనిదంతా వూసేశాడు. నీళ్ళు పుక్కిలిద్దామని తాగితే అవి కాస్తా వుప్పునీళ్ళని తెలిసొచ్చింది.

ఎందులో ఏం కలిపారో ఏం తింటే ఏమవుతుందో అర్థం కాలేదు. రాధ సైగలకి భావం కల్పించడానికి ప్రయత్నిస్తూ పదార్థాలు వంక మిఱ్ఱిమిఱ్ఱి చూడసాగాడు.

అమ్మాయిల్ని కసిరి పంపించి వచ్చింది మేనత్త. ఆవిడ కొంగు పట్టుకుని పిల్లిలా వచ్చింది రాధ.


మళ్ళీ కూరలూ అవీ తెప్పించి వడ్డించింది. దగ్గరుండి చూస్తుండమని కూతురికి చెప్పి వెళ్ళిపోయిందావిడ.



ఝారా!

టాప్‌లెస్‌గా మాగజీన్ కవర్ పేజీలకి పోజులిచ్చిన మమతా కులకర్ణి తన లెవల్‌ని తనే పెంచేసుకుంది. సునీల్‌శెట్టి లాంటి చోటా మోటా హీరోల్తో ఫోటోలు దిగను పొమ్మంది. పాపం! సునీల్‌శెట్టికి కోపమొచ్చి 'అవున్లే! నేను కూడా షర్ట్ విప్పేసి నిలబడ్తే నా ఛాతీ ముందర తన ఛాతీ తక్కువై పోతుందేమోనని భయపడివుంటుంది! — అని రిటార్ట్ ఇచ్చాడు.

— జెమిని





## పరిమళం

''మన ప్రేమ ఎల్లప్పుడూ ఇలానే
పరిమళం వెదజల్లుతూ వుండాలం
టే మనమేం చేయాలి గీత?''
''ఒళ్ళంతా సెంటు పూసుకోవాలి
సురేష్''
''ఆ...''

— ముత్యాల శ్రీ శరత్‌బాబు
(కొమరగిరిపట్నం)

కాలితో నేలరాస్తూ ఓణీ కొంగు వేలికి చుట్టుకుంటూ మౌనంగా, సిగ్గుగా నిలబడింది రాధ.

అన్నం తినకుండా ఆమె వంకే రెప్ప వాల్చడం మర్చిపోయి చూస్తుండిపోయాడు మురళి. చూస్తున్న కొద్దీ ఆమెలో కొత్త అందాలు కన్పిస్తున్నాయి మరి.

''భోం చెయ్యి బావా''

ఆమె చుట్టూ నేలమీద వెతకసాగేడు.

''ఏవిటి బావా వెదుకుతున్నావ్''

''ముత్యాలు''

''ఏంటీ''

''ముత్యాలు రాలిపడ్డాయి...''

''ఎక్కడ్నుంచి?''

''నీ నోట్లోంచి''

''పో బావా''

''నేను అప్పుడనగా వస్తే ఇప్పటికి నీకు తీరిక చిక్కిందన్నమాట మాట్లాట్టానికి!'' నిష్ఠూరంగా అన్నాడు.

''ఇంట్లో అంతా వున్నారు. ఏడిపిస్తున్నారు. అందుకనీ...''

''అవును వాళ్ళంతా పెళ్ళికూతుర్ని ఆట పట్టించడం మానేసి నిమ్మా నన్నూ పట్టుకున్నారేవిటి?''

''ఏమో మరి...'' నవ్వింది.

''అమ్మో అలా నవ్వకు''

''ఏం?''

''నాగుండెల్ని కోసేస్తున్నాయ్ కావాలంటే చూడు''

''గట్టిగా మాట్లాడకు బావా. ఎవరైనా వింటారు. తిను బావా... మా మంచి బావవి కదూ''

''నువ్వు స్వీటుని నోటికందిస్తేనే తింటాను. లేకపోతే తిననే తినను''

అటూ, ఇటూ చూసింది. ఎవ్వరూ తమని గమనించట్లేదు. దగ్గరికెళ్ళి పూతరేకు ముట్టి అందివ్వబోయింది. అందుకోడానికన్నట్టు ముందుకి వంగి గబుక్కున ముద్దుపెట్టుకున్నాడు.

ఆమె సిగ్గుల మొగ్గలయ్యింది.

''ఎవరైనా వస్తారు బావా...''

''తిను బావా...''

''సరే — రాత్రి నిరాశ పర్చకూడదు సుమా''

భోజన కార్యక్రమం పూర్తయ్యింది.

మురళీకి డాబామీద ఆరుబయట పక్కవేశారు. అయిష్టంగానే పైకెళ్ళాడు.

అప్పటికే అక్కడ చాలామంది మగాళ్ళు చేరి పేకాటలో కూర్చున్నారు. పడక మంచాలు కూడా చాలానే వచ్చి వున్నాయి. మగవాళ్ళంతా అక్కడే పడుకోక తప్పదని అర్థమై పోయింది. హుస్సురని నిట్టూర్చాడు.

''బావా!'' అంటూ వచ్చాడు. రాధ తమ్ముడు పదేళ్ళ గోపి.

ఇంతసేపూ ఎక్కడ దాక్కున్నావురా?'' ఇంతసేపూ వాడి వూసెలా మర్చిపోయానా అనుకుంటూ అన్నాడు.

''బావ—బావమరిది సినిమాకెళ్దాం బావా. భలేగుందిలే''

''నీలాంటి కుర్రాళ్ళు అలాటి సినిమాలు చూడకూడదురా!''

''పో భావా. హాల్లో సగంమంది నాలాటి కుర్రాళ్ళే''

''మా అక్క యమబిజీ బావా. మా అత్త— అదే పెళ్ళికూతురు చుట్టూచేరి పరాచాకాలుడుతున్నారు''

''సరిపోయింది. నాకేం తోచటం లేదురా''

''సెకెండ్‌షో సినిమాకి వెళ్దామా బావా. ఇప్పుడు సైకిళ్ళమీద బయల్దేరితే సినిమా అందేస్తుంది. చిట్టెమ్మ మొగుడు సినిమా చూద్దాం యమాగా వుందంట''

''నీకూ నీ సినిమా పిచ్చికీ ఓ దణ్ణం. నన్ను పడుకోనీ నాకు నిద్రస్తోంది'' వుత్తుత్తినే ఆవులించాడు.

''నువ్వెక్కడి బావవి బావా. ఒక సినిమా లేదు. ఒక సరదా లేదు. పోనీ బావా — అక్క సినిమాకొస్తుందేమో కనుక్కోనా? బాబాయి స్కూటర్ కూడా వుంది. ముగ్గురం వెళ్ళిపోవచ్చు.

''ఓ కనుక్కో... నేను రెడీ'' గబుక్కునవేశాడు వుత్సాహంగా.

''బావని ఎలా దార్లోకి తీసుకు రావాలో తెలిసిపోయిందోచ్'' అంటూ అరుచుకుంటూ వెళ్ళిపోయాడు గోపి. పిలిచినా విన్పించుకోలేదు.

రాధతో ఏకాంతంగా గడిపే అవకాశం చిక్కుతుంది కదాని ఎగిరిగంతేశాడు తప్ప అర్ధరాత్రి సినిమాకి ఆడపిల్లని పంపరనీ, పైగా ఇంటినిండా బంధువులున్నారనీ ఆ మర్నాడే పెళ్ళి అనీ ఆలోచించలేకపోయాడు. అనవసరంగా దొరికిపోయాడు. ఇప్పుడు గోపీగాడు వూరంతా టాంటాం వేసేస్తాడు కాబోలు!

'ఉత్త పల్లెటూరి బైతులు' అని విసుక్కోబోయి మింగేశాడు. తనూ ఆ తానులోని గుడ్డేనని గుర్తొచ్చి.

పౌర్ణమి వెన్నెల జల్లుగా కురుస్తోంది. ఎక్కడ్నుంచో రేరాణిపూల సౌరభం ఎగిరెగిరి వస్తోంది. చల్లగాలి చక్కిలిగింతలు పెడుతోంది.


మత్తెక్కిస్తోన్న వాతావరణం. పడగవిప్పుతోన్న కోర్కెలు.

నిద్రరాక దొర్లుతున్నాడు మురళి.

''ఏంటి మురళీ — దోమల బెడద ఎక్కువగా వుందా'' ఓ పేకాట వీరుడడిగాడు.

''అబ్బే వుత్తినే...''

ఇహ లాభం లేదనుకుని ఒళ్ళు దగ్గరపెట్టుకుని






## పొగరు

'నెంబర్‌వన్ మాధురీ దీక్షిత్ కన్నా నేనే పాప్యులర్! నాకే ఎక్కువ ఫ్యాన్ మెయిల్ వస్తుంది' అంటో డబ్బా కొట్టుకుంటోంది మమతా కులకర్ణి. ఈ విషయమై మాధురిని కదిలిస్తే — 'సినీ ఫీల్డ్‌కి క్రొత్తగా వచ్చిన అమ్మాయిలు ఇలానే తల బిరుసుగా మాట్లాడ్తారు. పాపం! వాళ్ళని కంట్రోల్ చేయటానికి వెనక ఎవరూ వుండరేమో! నన్ను మా పేరెంట్స్ ఎంతో డిసిప్లిన్‌లో వుంచారు అందుకే నేనెపుడూ అలా పొగరుగా మాట్లాడలేదు' అంటోంది!

— జెమిని

పడుకున్నాడు.

రాధ కళ్ళముందు కదిలింది.

పసిమి ఛాయ. పరువళ్ళు తొక్కే వయస్సు. తీర్చిదిద్దిన అవయవ సంపద. కవ్వించే విశాలనేత్రాలు. మోహావేశంతో ముంచెత్తే చిలిపి నవ్వు. కోర్కెల్ని బుసలు కొట్టించే పొడుగాటి జడ.

టీనేజిలో వున్న పిరప్. లంగాఓణీ ధరించిన రెబక్కా.

అందాల రెమ్మ. బాపు బొమ్మ.

ఇప్పుడే కాదు చిన్నప్పట్నుంచీ అంతే. మేనత్త ఇంటికెళ్ళే చిన్న అవకాశం వస్తే చాలు ఎగిరిగంతేశేవాడు. అందుక్కారణం రాధ.

ఎందరో ఈడు పిల్లలున్నా తను రాధతోనే చెట్టపట్టాలేసుకుని తిరిగేవాడు. రాధ తనకన్నా చిన్నదైనా ఆమె చెప్పినట్టు వినేవాడు. ఆమె ఆరిందాలా చెబితే తను శిష్యుడ్లా వినేవాడు. ఎంచేతో ఆ వయస్సు నుంచీ కూడా ఆమె అంటే ఎంతో ఆరాధన! మందహాసం మొలిచిందతడి పెదాల మీద. గోదావరి ఒడ్డే పరుగెత్తడం. మామిడి కాయలు కాకిఎంగిలి చేసి తినడం, ఉప్పూకారం అద్దుకుని వుసిరికాయలు కొరుక్కోవడం, కాలవలో ఈత కొట్టడం, కందికాయలు దొంగచాటుగా కోసుకొచ్చి వుడకేసుకుని తినడం, అట్ట కిరీటాలు ధరించి నాటకాలెయ్యడం, బొమ్మల పెళ్ళిళ్ళు చెయ్యడం — ఓహ్ ఎంత మధురమైనవి చిన్ననాటి ముచ్చట్లు!

అవి తలచుకుంటూ కమ్మని నిద్రలోకి ఒరిగిపోయాడు.

తన మరుటవో దేవత ముద్దు పెట్టుకుంటున్న అనుభూతి కల్గా మెలకువ వచ్చింది మురళికి.

కళ్ళు విప్పేడు. రాధ వూపిరి వెచ్చగా తగిలింది.

ఆమె పెట్టిన ముద్దు విద్యుత్ అయి అతడి నరాలన్నిట్నీ విద్యుత్తేజంతో నింపేసింది.

గబుక్కున ఆమె మెడచుట్టూ చేతులేసి మీదికి లాక్కున్నాడు. అతడి గుండెల మీదపడి వదిలించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టు నటించింది రాధ.

''ఏయ్ దొంగా మెలకువగానే వున్నావా?''

''నీకోసం కలలో తపస్సు చేస్తున్నాను''

''ముక్కుమూసుకుని తపస్సు చేసుకునే వారికి నేనెందుకో''

నా తపస్సు నీ గురించే గనుక''

''మాటలు బాగానే నేర్చింది గోరువంక. ఇంక వదిలేయ్ బావా ఎవరైనా చూస్తారు''

''చూస్తే చూడనీ... నవ్వితే నవ్వనీ... నాకేటి సిగ్గా''

''సిగ్గు నీక్కాదు నాకు''

గబుక్కున లేవబోయింది గాని ఆమె ప్రయత్నాన్ని సాగనివ్వలేదతడు. ఆమెని గట్టిగా హత్తుకున్నాడు.

ఆమె శరీరాన్ని తడుముతోన్న చేతులు మెల్లగా ఆమె ఎద ఎత్తులమీదికి పోతోంటే నిజంగానే వారించాలనుకుంది కాని వారించలేకపోయింది.

అందిన చోట్లల్లా ముద్దులు కురిపించాడు. ఆమె కూడా అతడితో పోటీ పడింది. వయస్సు మజ్జిగని కోర్కెల కవ్వం చిలికింది. వొంట్లోంచి సెగలు పొగలు వస్తుంటే తమకంతో పెనవేసుకుపోయారిద్దరూ.

ఇంకాస్సేపుంటే ఏం జరిగేదో గానింతలో ఎవరో వస్తున్నట్టు అడుగుల చప్పుడు విన్పించింది. గబుక్కున విడివడ్డారు. రాధ మంచం కిందికి దూరింది. మురళి దుప్పటి ముసుగేసుకున్నాడు. ప్రక్క మంచాల వాళ్ళు గుర్రు పెట్టి నిద్రపోతున్నారు.

'చుట్టుప్రక్కల ఇంతమంది ఉండగా...' ఆపైన వూహించలేక సిగ్గుపడింది రాధ..



## పొగలు

''మన మేనేజర్ గాడేంటే, అలా నోట్లోంచి పొగలు వదులుతున్నాడు?'' అడిగాడు ప్రభాకర్

''ఇదంకా మనందరిమీద నిప్పులు కక్కాడు కదా. వాటి ప్రభావం అయి ఉంటుందిలే...'' శాంతంగా చెప్పాడు శివ.

— తుని అడబాల సూర్యనారాయణ
(విజయవాడ)

మల్లె మొగ్గల్నీ, మొగలి రేకుల్నీ సువాసనలు వెదజల్లు నివ్వకుండా అరికట్టలేరెవ్వరూ... అలాగే యౌవనపు పొంగుల్నీ, వురకలేసే కోరికల గుర్రాల్నీ అదుపు చెయ్యగరేమోగాని అరికట్టనూలేరు.

తీయగా నిట్టూర్చిందామె.

ఒకాయన డాబామీదకొచ్చి చివరి మంచంమీద కూర్చున్నాడు. తాపీగా చుట్ట కాల్చి పీకపడేసి పడుకున్నాడు.

సద్దు చెయ్యకుండా మేడమీంచి దిగివెళ్ళి పోయింది రాధ.

ఆ పానకంలో పుడకని రాత్రంతా తిట్టుకుంటూనే వున్నాడు మురళి. అదే సమయంలో కొద్ది క్షణాల రసానుభూతిని తలచుకుంటూ మైమరచిపోయాడు కూడా...

తెల్లగా తెల్లవారిపోయింది.

ఒళ్ళు విరుచుకుంటూ లేచాడు మురళి. మంగలి తెచ్చిచ్చిన పందుం పుల్లని నముల్తూ పిట్టగోడ దగ్గర నిలబడ్డాడు.

పెళ్ళి పనులు జోరుగా సాగిపోతున్నాయి. పూరిబంతి వేశారు పురుషోత్తంగారు. అంచేత వంట హడావిడి చాలా ఎక్కువగా వుంది.

తలస్నానం చేసి జుట్టు ఆరబెట్టుకుంటూ పెరట్లో కొచ్చింది రాధ.

పచ్చని పట్టు పరికిణీ, పచ్చని జాకెట్టు ధరించి రాణీరంగు ఓణీ వేసుకుని మెడలో ముత్యాలదండా, లాకెట్టు వగైరా ధరించిందేమో వనలక్ష్మిలా వుందామె.

ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి. ఆమె కనురెప్పలు బరువుగా వాలిపోయాయి. బుగ్గలు కెంపులయ్యాయి. ఆ కెంపుల్ని ముద్దాడలేకపోయానే అని వాపోతూ చిన్నగా ఈల వేశాడు.


ఆమె ముక్కుమీద వేలుంచుకుని సంజ్ఞ చేసింది. ఒక నడివయస్సావిడ ''ఏం బుల్లోడా'' అనడిగింది ఆమెని చూసి ఈల వేశాడనుకుని కాబోలు.



## ఎలా తీర్చుకోను?

వేషాల కోసం చెప్పులు అరిగేలా తిరిగి వేషాలు దొరక్క బాధపడుతున్న తరుణంలో కృష్ణారెడ్డి గారు మంచి బ్రేక్ యిచ్చారు. ఈ జన్మకీ బ్రేకు చాలు అనుకుంటుంటే హీరోని చేశారు. నా మీద లక్షలు అభిమానంతో కుమ్మరిస్తూ సినిమా తీస్తుంటే నేను ఎన్ని జన్మలకు ఋణం తీర్చుకోగలను' అంటూ కంట తడిపెట్టాడు అలీ కృతజ్ఞతగా!

—సాయిరాం





### తపస్సు

"తపస్సు చేస్తావా ఏ దేవుడు
కోసం"
"దేవుడి కోసం కాదు"
"మరి"
"రంభకోసం"

— సిహెచ్.వి.వి.ఎస్. మూర్తి
(కొమరగిరిపట్నం)

ముఖం చాటేసి అక్కడ్నుంచి తప్పుకున్నాడు మురళి.

ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ లోపలికెళ్ళిపోయింది రాధ.

స్నానాదులు, కాఫీ టిఫెన్లు ముగించి పెళ్ళికొచ్చిన మగవారితో బాటు పందిట్లో వేసిన కుర్చీలో కూర్చున్నాడు మురళి. ఏదో రకంగా రాధతో మాట్లాడదామని అతడు చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు.

గోపీగాడు ఎక్కడ షికార్లు కొడుతున్నాడో గాని వాడి జాడే లేదు. క్రితంరోజు అతడ్నేడిపించిన అమ్మాయిలు కూడా అతడి గొడవ వదిలేసి పెళ్ళి సందడిలో పడ్డారు.

రాత్రంతా పెళ్ళి పందిట్లో వుండగా రాధని పెరటివెనుక నున్న తోటలోకి తీసుకుపోతే బావుంటుందని వూహాల్లుకుంటున్నాడు మురళి.

అతడెంతో అసహనంగా, విరాగ్గా, విసుగ్గా చూడగా చూడగా చీకటి పడింది.

"హమ్మయ్య" అనుకున్నాడు మురళి.

రాత్రి పదకొండింటికి పెళ్ళి ముహూర్తం. మగపెళ్ళి వారొచ్చేశారప్పుడే. ఓ ప్రక్కన భోజనాలవుతుంటే మరో ప్రక్క తీపి పళ్ళేలూ, పానకం కావిడా తీసుకుని బయల్దేరారు అమ్మలక్కలు. వారిలో రాధా వుంది. ఆమె వుంది గనుక మురళి కూడా బయల్దేరాడు.

రాధ వెనుకనే నడుస్తున్నాడు. ఆమె ఒకడుగు ఆగుతూ అతడికి రాసుకు నిలబడే అవకాశం కల్పిస్తోంది. మధ్య మధ్య ఆమె భుజాలమీద చేతులేస్తూ అక్కడక్కడా నొక్కుతూ ఉల్లాసంతో షంతో పొంగిపోతుంటే "చిలక కొట్టుడు కొడితే చిన్నదాన..." పాటని యమగా వాయించేస్తున్నారు బ్యాండుమేళం వారు.

పెళ్ళి కార్యక్రమం మొదలయింది. కావాలనే ఓ ప్రక్కగా కూర్చున్నాడు మురళి. రాధ మాత్రం పట్టు చీరకట్టుకుని నగలు పెట్టుకుని పుత్తడి బొమ్మలా వుంది. ఎంతో హుందాగా ఆరిందాగా కాస్త పెద్దదిగా వున్న ఈమెయేనా తనెరిగిన రాధ అని ఓ క్షణమే అయినా అనుమానపడకుండా వుండలేకపోయాడు. ఆమెనే చూస్తూ ఆమె కదలికల్నే గమనిస్తూండిపోయాడు.

ఆమె ఇంట్లో వెళ్ళడం చూసి మెల్లగా తనూ లోపలికి వెళ్లాడు. ఆమె కన్పించలేదు. మంచినీళ్ళడిగి త్రాగి వుమారుమని వస్తోంటే వీధి గుమ్మం దగ్గర నిలబడి పెళ్లి చూస్తూ కనిపించింది రాధ.

వుత్సాహం పొంగి వచ్చింది. మెల్లగా ఆమె వెనక చేరి ఆమె నడుం ఒంపుమీద గభాల్న ముద్దుపెట్టుకున్నాడు.

ఆమె చటుక్కున వెనుదిరిగింది.

ఆమె రాధ కాదు సరోజ.

నోట తడారిపోగా బెదురు చూపులు చూస్తూ నీళ్ళు నమిలాడు. ఆమె ఏం అల్లరి చేస్తుందోనని భయపడి అర్థింపుగా క్షమించమన్నట్టుగా చూశాడు. ఆమె కోపంగా చూసి సరదాగా నవ్వేసరికి హాయిగా నిట్టూర్చాడో లేదో నీవు వెళ్ళుమంది.

అదిరిపడి వెనుదిరిగితే ఏముందీ వుగ్రిణిలా రాధ!

"నువ్వనుకుని... వెరీసారీ రాధా..."

"ఇది మరీ బాగుంది. నాకు చెప్పకుండా తనకి సారీ చెప్పడమేంటి" సరోజ ఎదుర్కొంది.

"అదీ... అదీ..." అటూ ఇటూ చూసి పందిట్లోకి పరుగెట్టాడు.

ఆ పిమ్మట చాలా బుద్ధిగా కూర్చున్నా పెళ్ళి మాత్రం చూళ్ళేదు. రాధకి కోపం పోయిందో లేదో అనవసరంగా తొందరపడ్డానని నొచ్చుకుంటూ ఆమె వంక పదేపదే చూస్తూనే వున్నాడు గాని ఆమె అతడివంక చూడనే లేదు.

భారంగా నిట్టూర్పక తప్పలేదు.

ఆ రాత్రి కూడా అతడి పడక డాబా మీదే ఏర్పాటు చేశారు. మరి చేసేదేం లేదు గనుక దానిని గోడ ప్రక్కగా కాస్త మరుగ్గా వుండేట్లు ఏర్పాటు చేయించుకున్నాడు.

ఏదోవేళ ఏదోవంకన రాధ వస్తుందని ఎదురు చూశాడు గాని అప్పగింతలు గొడవలో వున్న ఆమె రాలేదు.

ఆమె కోసం ఎదురు చూస్తూనే నిద్రపోయాడు.

మురళి లేచేసరికి బారెడు పొద్దెక్కింది. ఉదయమే లేచి చాలా మంది బంధు మిత్రులు వెళ్ళిపోయారు కాబోలు ఇంట్లో హడావిడి తగ్గింది.

ఇవాళ కావల్సినంత సమయమూ, స్వేచ్ఛా చిక్కుతాయి గనుక ఎలాగోలా రాధని తోటలోకి తీసుకుపోయి ఓ పట్టుపట్టాలని నిశ్చయించుకున్నాడు.

హుషారుగా కాలకృత్యాలు ముగించాడు. గోపీని పిలిచి సినామాలంచం చూపి "నాకు తలపోటుగా వుందన్చెప్పి మీ అక్కని తీసుకురా" అని పంపేడు.

రాధ రాలేదు గాని గోపీయే వచ్చాడు.

"సారీ బావ. అక్క అత్తయ్యతో బాటు వూరెళ్ళిందిట"

"ఏ వూరు?" భూమి కంపిస్తున్నట్టుగా అన్నీ చీకుగా అరిచాడు.

"అవునయ్యా. తోడుపెళ్ళికూతురిగా మా పెద్దాడబడుచుని పంపేం. అయినా రాధని కూడా పంపమని ఒకటే గొడవ చేసింది పెళ్ళి కూతురు. పద్ధతి కాకపోయినా దాన్ని నిరుత్సాహ పర్చలేక అప్పటికప్పుడు అనుకుని పంపించేం. ఎంతా రేపటికల్లా వచ్చేస్తుంది" మేనత్త అంది.

డీలా పడిపోయాడు.

'ఆశ నిరాశేనా—' అని పాడుకుంటూ ఆ పగలూ, రాత్రి, ఆ మర్నాటి పగలూ ఒంటరిగా



### కోరిక

కోటా ఈమధ్య రవీంద్రభారతిలో గురుపూజ చేసి సంచలనం సృష్టించాడు. అందరూ అభినందించారు. అయితే కోటాలో ఒకే ఒక కోరిక మిగిలిపోయిందట. అది తను ప్రాణంగా అభిమానించే గురువుగా తన హృదయపీఠంమీద ప్రతిష్ఠించుకున్న 'ఆత్రేయ' గార్ని సన్మానించలేకపోయానన్న భావం వ్యక్తం చేశాడు. కోటా గొప్ప మనసున్న వాడు. అందుకే మనసు కవి ఆత్రేయను మరిచిపోలేకపోతున్నాడు.

—సాయిరాం



గడిపేశాడు మురళి. అన్నట్టు రాత్రి అతడికి గదిలోని పందిరి మంచం ఇచ్చారు కూడాను!

పెళ్ళికొడుకూ, పెళ్ళికూతురూ వచ్చారు.

ఆవేళే వారి శోభనం.

తెల్లని సిల్కు చీరకట్టుకున్న రాధ శోభనపు పెళ్ళి కూతుర్లా కన్పిస్తూ కవ్విస్తాంటే మురళి ఒంట్లోంచి ఆవిర్లు రాసాగాయి. మరి నిలవలేక ఆమెని పిలిచి చెవిలో ఏదో రహస్యంగా చెబుతున్నట్టు ఒంగి అమాంతం కౌగిల్లో బంధించి పెదవి ఎంగిలి చేశాడు.

"చీర నలిగిపోతుంది బావా" అంటూ గడుసుగా జారుకుంది.

ఆ తరువాతామె కన్పించలేదు. అవతల పూజ మొదలయ్యింది.

రాధ కోసం అటూ, ఇటూ తిరుగుతొంటే, "రాధ మంచం అలంకరిస్తోందయ్య ఓ చెయ్యి వెయ్యరాదూ" అంది మేనత్త.

ఆవిడ మాటలు అమృతపు సోనల్లా విన్పించాయి. "అలాగే అత్తా... డెకరేట్ చెయ్యడం నాకు బాగా వచ్చు." అంటూ గదిలోకి నడిచాడు.

పిల్లలు పూలందిస్తొంటే దండలు గుచ్చుతోంది రాధ. అతడ్ని చూసి తత్తర పడుతూ "ఎవరైనా చూస్తారు బావా" అంది.

"చూస్తే చూడనీ, అత్తయ్యే వెళ్ళమంది." గట్టిగా అనేసి, "పిల్లలూ— మీరీ గదిలోకి రాకూడదమ్మ, పూలు నేను అందిస్తాను గాని మీరెళ్ళిపోండి" అని పంపించేశాడు.

పూలని బంతిగా చేసి అతడి మీదకి విసిరి నవ్వింది. అది అందుకుని గురి చూసి విసిరాడు.

గురికి తగిలింది. ఆమె సిగ్గుల మొగ్గ అయ్యింది. అతడొచ్చి వేడి ముద్దులు పెట్టేశాడు. ఆమె తోసేసింది. అతడు దోసిళ్ళతో మల్లెల్ని ఆమెమీద పోసేశాడు. అయ్యో అంటూ తోసింది. ఆమెని పట్టుకుని మంచంమీద వెనక్కి పడ్డాడు. ఆమె వచ్చి అతడిమీద పడింది. గాలికూడా చొరలేకపోయింది వారి మధ్య కొన్ని క్షణాలపాటు.

ముందుగా రాధ తేరుకుని కౌగిలి విడిపించుకుని మంచం దిగింది.

"ఇలా అయితే వెళ్ళి పోతాను" బుంగమూతిపెట్టింది.

"రాత్రి తోటలోకి వస్తానంటే బుద్ధిగా వుంటాను"

మోహనంగా నవ్వింది.

మైమరచిపోయాడు.

సన్నగా ఈలవేస్తూ పూలదండల్తో మంచాన్ని అలంకరిస్తొంటే ఒకామె వచ్చింది. "గదిలో ఇద్దరూ ఏం చేస్తున్నారూ" అంటూ.

అందంగా సిగ్గు పడ్డారిద్దరూ. వాళ్ళని చూసి ఆవిడా సిగ్గుపడి వెళ్ళిపోయింది.

నవదంపతుల్ని గదిలోకి పంపించడమూ, ఆడంగులు హాస్యాలు, చాటుమాటు చూడటమూ, చెవులు రిక్కరించి వినడాలూ, వగైరాలన్నీ సద్దుమణిగాయి.

మిగతా గదుల్ని ఆడవాళ్ళు ఆక్రమించడంతో మళ్ళీ మురళి పడక డాబా మీదికి మారిపోయింది.

అయినా ఇదవ్వలేదు. మిన్ను విరిగి మీదపడ్డా సరే ఆ రాత్రి రాధ కరుణించి తీరుతుందని అతడి ధీమా.

అర్ధరాత్రివేళ మువ్వల చిరుశబ్దం చేసుకుంటూ శృంగార దేవతలా వచ్చింది రాధ. ఈల వేయబోయే ఆగిపోయాడు మురళి. సమ్మోహనంగా నవ్వింది. అమృతం పంచుతాను రమ్మని సైగచేసి మోహినిలా నడుచుకుంటూ తోటలోకి దారితీసింది.

క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా అనుసరించాడు మురళి.

తోటలోని గడ్డిమేటు ప్రక్కన వాలేసుకున్నాడామెని.

తపః ఫలాన్ని అంది పుచ్చుకున్నట్టు అందుకున్నాడు. ఆమెనిలువెల్లా ముద్దుల వర్షం కురిపించి బిగికౌగిట్లో నలిపేశాడు. తీరని దాహంతో ఇద్దరూ పెనవేసుకున్నారు.

ఎక్కడ్నుంచి ఎలా వూడిపడిందో గాని "ఎవర్రా" అంటూ వాళ్ళ ముందు ప్రత్యక్షమయ్యింది ఓ ముసలావిడ.

ఇద్దరూ విడివడి దొరికిపోయిన దొంగల్లా తలవొంచుకుని మొఖాలు చాటేసుకుని నిలబడ్డారు.

వాళ్ళని గుర్తుపట్టి ముసిముసిగా నవ్వింది.

మీ తప్పేం లేద్రా. నెల్రకితం పెళ్ళయిన కొత్త దంపతులామె. మీకు గదివ్వని పెద్దోళ్ళదే తప్పంతా నేవెళ్ళి పోతానుగాని నన్ను చందమామవో, దిష్టి పిడతవో అనుకుని మర్చిపోండి." అంటూ వడివడిగా వెళ్ళిపోయింది.

రెట్టించిన ఉత్సాహంతో ఒకర్లో ఒకరు ఐక్యమైపోయారు. రతీమన్మథులై రసకేళిలో ఈదులాడారు. స్వర్గపుటంచులు చూశారు.

మల్లెలు నలిగి నవ్వినా మొగలిరేకు మాత్రం అలిగింది!

*



### ఫ్రీషో

"ఏం! సుబ్బారావు రోజూ నువ్వా సినిమా చూస్తున్నావు... అంత బాగుందా?"

"అబ్బే! ఏం లేదండి. వంద షోలు చూస్తే ఒక షో ఫ్రీగా చూపిస్తారట అందుకని"

— టి. కృష్ణారావ్ (జయపూర్)



### 'అ' 'ఆ' సెంటిమెంటు

చిన్నప్పుడు 'అ' 'ఆ'లు ఇండస్ట్రీలో నిర్మాతలు, దర్శకులూ, హీరోలు గుర్తుతెచ్చుకుంటున్నారు. ఈమధ్య ఒక నిర్మాత తన చిత్రానికి అ, ఆ, ఇ, ఈ, పేరు పెట్టారు. అలాగే 'అ'తో అల్లుడుగారు, అంకురం, అల్లరి ప్రియుడు, అల్లరి మొగుడు చిత్రాలు హిట్ అయ్యేసరికి మోహన్‌బాబు తన తాజా చిత్రానికి 'అల్లరి పోలీసు' పేరు పెట్టాడు. అలాగే కోడి 'ఆహుతి', 'అంకుశం' హిట్‌లతో యిప్పుడు 'అమ్మోరు', 'ఆవేశం' మొదలు పెట్టారు.

— సాయిరాం

